


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 12 నవంబర్ 2025 - పేజీలు 8


## రైతు సేవలో తరించేందుకు గ్రామాల బాట పట్టనున్న యార్డు అధికారులు, పాలకవర్గం

**గత వైభవం కోసం రైతు వద్దకే అధికారులు**
**యార్డు కలకల లాడే రోజుల కోసం ముందుకు అడుగులు..**

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** అంతర్జాతీయంగా పేరుందిన దుగ్గిరాల మార్కెట్ యార్డులో నూతన శోభ కోసం యార్డ్ అధికారులు, పాలకవర్గం ఓ అడుగు గ్రామాల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఒకప్పుడు ఆకాశం పచ్చబడినట్లుగా యార్డులో పసుపుతో పచ్చ పచ్చగా చల్లినట్లుగా, అనునిత్యం పసుపు లోగిళ్ళతో కలకలలాడే రోజులు కోసం యార్డు అధికారులు గ్రామాలు బాట పట్టేందుకు పయనిస్తున్నారు. గత రెండు దశాబ్దాల క్రితం పసిడితో పోటీ పడుతూ ధరలు పెరిగే రోజులు కను మరగ వడంతో పాటు ధరలు తగ్గి అమ్మకాలు తగ్గడంతో యార్డు కళ తప్పింది. ఈ ఏడాది పసుపు పంట వచ్చినప్పటికీ సరైన ధరలు లేక రైతులు లబోదిబో అంటుండగా, మరోవైపు పనులు లేక పనిచేసే.హ మాలీలు కార్మికులు ఆందోళన చెందుతున్నారు .ధరలు లేనప్పటికీ మార్కెట్ వసూళ్లలో ముందుంటూ ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నారు. దుగ్గిరాల పసుపు మార్కెట్ కు ప్రత్యేక గుర్తింపు పొందడంతో పాటు ఆదాయమును పెంచేందుకు అధికారులు శ్రద్ధ తీసుకుని ముందుకు వెళుతున్నారు. యార్డు పరిధిలో. చెక్ పోస్టులను పటిష్ట పరుస్తూ చెక్క పోస్టుల్లో నూతన కూటమి ప్రభుత్వం నియమించిన సిబ్బందిచే తనిఖీలు చేస్తూ యార్డు ఆదాయాన్ని ప్రభుత్వం ఇచ్చిన మార్కెట్ రుసుమును సాధించుకుంటున్నారు. మార్కెట్ యార్డులోప్రస్తుతం ధర లేక పోతలు నామాత్రంగా ఉండడంతో యార్డుకు నూతనంగా బదిలీపై వచ్చిన యార్డ్ కార్యదర్శి జెవి సుబ్బారావు బృహత్కర నిర్ణయంతో ముందుకు వెళ్లేందుకు రేడీ అవుతున్నారు .దుగ్గిరాల మార్కెట్ యార్డ్ పరిధిలో పసుపును పండించే గ్రామాల్లోని రైతుల వద్దకే నేరుగా వెళ్లి పసుపు

వివరాలు 5 లో


## స్టాంప్ పేపర్ అమ్మకాల్లో భారీ అవినీతి..!



- స్టాంపు పేపర్‌ల అమ్మకాల నుండి తప్పకున్న రిజిస్టార్ కార్యాలయాలు
- రూ.40 స్టాంపులకు రూ.100 వసూలు రూ.40 ఇండెంట్ కు రూ.50 చలానా
- స్టాంప్ రైటర్లతో కిక్కిరిసిపోతున్న రిజిస్టార్ కార్యాలయాలు
- పట్టించుకోని జిల్లా రిజిస్టార్...
- తీవ్రంగా నష్టపోతున్న స్టాంపు పేపర్ల కొనుగోలుదారులు..

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** కంచే చేను మేస్తే.. కనుక్కునేది ఎవరూ.. అన్న చందాన గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిస్థితి నెలకొంది. రిజిస్ట్రేషన్ శాఖలో అందాల్సిన సేవలను నిలిపివేసిన తెలుసుకోలేని దుస్థితిలో జిల్లా రిజిస్టర్ ఉండడం శోచనీయం. జిల్లాలోని రిజిస్టార్ కార్యాలయాలను ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అక్కడ వినియోదారులకు అందుతున్నటువంటి సేవలపై పర్యవేక్షణ జరపాల్సిన బాధ్యత జిల్లా అధికారి పై ఉంది. జిల్లా రిజిస్టార్ గా వారి విధివిధానాలలోనూ ఈ అంశాన్ని స్పష్టంగా పేర్కొనడం జరిగినది. ఆచరించే వారికి చట్టాలు తెలుస్తాయే.. తప్పా.. ప్రభుత్వ నిబంధన వాడిని అమలు చేయని వారికి ఆ చట్టాలను నిబంధనలు ఏం చేస్తున్నాయో ఎలా

5 లో



## సాంస్కృతిక వికాసానికి జలమే ఆధారం

**కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెం రూ.1.20 కోట్లతో నిర్మించిన 21 ఎకరాల చెరువును కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ లతో కలిసి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం ప్రారంభించారు.

వివరాలు 5 లో



**4 స్టార్ హోటల్ వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు**

5 లో..

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్

-ప్రజలు, టీడీపీ కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి
-సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 72వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సాధ్యమైనంత త్వరగా అర్జీలు పరిష్కరించి అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు**

టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ హయాంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి

5 లో





## వాటర్ షెడ్ మహొత్సవంలో పాల్గొన్న మన్నవ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రతిపాడు నియోజకవర్గం, వెంగళాయపాలెం లో మంగళవారం జరిగిన వాటర్ షెడ్ మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు మిషన్ వాటర్ షెడ్ పునరుద్ధరణలో భాగంగా 21 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన చెరువు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో, కేంద్ర. రైతు సంక్షేమ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ , కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ గారు నల్లపాడు లయోలా స్కూల్ గ్రౌండ్ లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకే ఎంఎస్ఎంఈ పార్కులు

### -శాసనసభ్యులు యరపతినేని





**దాచేపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సాధ్యమైనంత వరకు ఉపాధి కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎం ఎస్ ఎం ఈ ల శంఖుస్థాపన కార్యక్రమం లో భాగంగా గురజాల నియోజకవర్గానికి సంబంధించి ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటు దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నడికుడి ఇండస్ట్రీయల్ ఫేజ్ 2 లో నిర్వహించారు.వర్చువల్ గా జరిగిన ఈ శంఖుస్థాపన కార్యక్రమం లో రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంఖుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ అనుభవం, విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, నిరుద్యోగ యువత తమ స్వయం ఉపాధి కొరకు ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా 50 ఎం ఎస్ ఎం ఈ పార్క్ లకు మంగళవారం వర్చువల్ గా శంఖుస్థాపన చేసారని యరపతినేని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ విషాల్, గురజాల ఆర్డివో మురళి, దాచేపల్లి తహశీల్దార్ గోగిసాని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ అధికారులు, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి మంత్రి లోకేష్ అండ

### –హామీ ఇచ్చిన విధంగా సొంత నిధులతో ట్రై స్కూటీ అందజేత




**మంగళగిరి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడును అభినందించేందుకు కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం చెన్నూరు నుంచి పాలకొల్లుకు ఆటోలో వచ్చిన దివ్యాంగుడు మెర్ల వెంకటేశ్వరరావుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ లో వెంకటేశ్వరరావును కలిసి హామీ ఇచ్చిన విధంగా ట్రై స్కూటీనీ స్వయంగా అందజేశారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు, నిమ్మల రామానాయుడు చేస్తున్న పనులను చూసి అభినందించేందుకు వెంకటేశ్వరరావు గత నెలలో పాలకొల్లులోని మంత్రి నిమ్మల కార్యాలయానికి ఆటోలో వచ్చారు. చంద్రబాబు గారితో ఫోటో దిగాలనే కోరికను వెలిబుచ్చారు. దీంతో అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా కోరిక నెరవేరుస్తానని, ట్రై సైకిల్ అందజేస్తామని మంత్రి నిమ్మల హామీ ఇచ్చారు. దివ్యాంగుడి స్పందన చూసి చలించిన మంత్రి నారా లోకేష్.. తన సొంత నిధులతో వెంకటేశ్వరరావుకు ట్రై స్కూటీ అందజేస్తానని హామీ ఇచ్చారు. నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. లోకేష్‌ను స్వయంగా కలిసి ట్రై స్కూటీ అందుకోవడం పట్ల వెంకటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు.

## ఆస్టర్ రమేష్ హాస్పిటల్ అపూర్వ విజయం

### నెలలు నిండని పసికందుకు జీవం పోసిన వైద్యులు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఆస్టర్ రమేష్ హాస్పిటల్ లో బర్త్ అండ్ బియాండ్ విభాగంలో నియోనేటలజీ బృందం ఒక నూతన వరవడికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 24 వారాల పసికందు (పుట్టిన బరువు 700 గ్రాములు) పుట్టుకతోనే ప్రీమెచ్యూరిటీ వలన కలిగిన అన్ని రకాల ఇబ్బందులను నియోనేటాలజి విభాగం సరైన పద్ధతిలో ఎదుర్కొని విజయం సాధించింది. పసికందుకు రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోం, బ్రాంకో పల్మనరీ డిస్ప్లేసియా వంటి ప్రాణాంతక పరిస్థితులను ఎదుర్కొంది. ఇదే కాకుండా పిడిఏ అంటే గుండెలో రంధ్రం మూసుకొని పోకుండా ఇబ్బందికి గురి చేసినప్పుడు పిడియట్రిక్ కార్డియాలజీ బృందం చికిత్సను అందించి ఫలితం సాధించారు. కంటికి సంబంధించిన రెటినోపతీ అఫ్ ప్రీమెచ్యూరిటీని లేజర్ చికిత్స ద్వారా నయం చేసారు. ఇది కేవలం సమిష్టి కృషితోనే సాధ్యం అవుతుంది అని నిరూపించారు. జులై నుండి ఏర్పడిన కొత్త బృందం సీనియర్ నియోనేటాలజిస్ట్ డాక్టర్ అనిత చాగంటి, డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో బర్త్ అండ్ బియాండ్ పెరినేటలజీ, నియోనెటాలజీ విభాగం అభివృద్ధి చెందింది అని డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత వివరించారు. ఈ విభాగం సతఫలితాలు సాధించడంలో సహకరించిన నర్సింగ్ మరియు పేరా మెడికల్ విభాగలకు కృతజ్ఞతలు తెలిపారు. వీరందరి కృషిని ఆస్టర్ రమేష్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు అభినందించారు. ఈ విభాగంలో హై రిస్క్ ఎమర్జెన్సీ గైనకాలజిస్ట్ డాక్టర్ అనురాధ, డాక్టర్ వసంత, డాక్టర్ భాను తేజ గవారి సేవలనదిస్తునారు. ఈ సమావేశం లో నీనేటలజీ బృందం డాక్టర్ అనిత, డాక్టర్ మహేష్, పెడియ్రాట్రిషియన్ డాక్టర్ తన్వీర్, డాక్టర్ అపూర్వ, పెడియట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జ్యోతి ప్రకాష్, పెడియట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ భరత్ సిద్ధార్థ, పెడియట్రిక్ కార్డిక్ అనేస్తేస్ట్ డాక్టర్ పవన్, డాక్టర్ లోగన్నాధన్ పాల్గొన్నారు.






## ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం యువకుడు మృతి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** నవంబర్ 11 : పిడుగురాళ్ల పట్టణంలోని సూర్యసెమ్ వద్ద హెూటల్ నడుపుతూ తన స్వగ్రామం మేకలదీన్నే తండాకు బైకుపై వెళు తుండగా జూలకల్లు, కారంపూడి గ్రామం మధ్యలో ఆర్టీసీ బస్ ను గుద్దటంతో బాణావతి సెవనాయక్ తండ్రి సింగ్ నాయక్ 42 సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడు. పిడుగురాళ్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల మార్చురికి తరలించినట్లు పోలీసు వారు తెలిపారు.



## విన్నకోట పదవికి వన్నె తేవాలి

### -టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరిలో టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు కార్యాలయంలో నూతనంగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావు మంగళవారం టీడీపీలోని తమ సామాజిక వర్గం నాయకులతో కలసి పోతినేని ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విన్నకోట శాలువాతో పోతినేని ని ఘనంగా సత్కరించారు. అనంతరం పోతినేని మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు పదవులు పంపకంలో కూడా న్యాయం చేస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే కమ్యూనిజం భావాలతో ఉన్న విన్నకోట టీడీపీ అభివృద్ధికి, పార్టీ గెలుపుకు చేసిన కృషిని గుర్తించి, మంత్రి లోకేష్ కార్పొరేషన్ డైరెక్టర్ తో గౌరవించడం అభినందనీయమన్నారు. పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేసి భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను పొందాలని పోతినేని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోట సాంబశివరావు, రంగశెట్టి నరేంద్ర, ఆకుల ఉమామహేశ్వరరావు, అన్నెం కుసుమ, గాదె శ్రీనివాసరావు, మిరియాల సత్యనారాయణ, రాఘవరపు బాలకృష్ణ, మల్లాది శ్రీనివాసరావు, మోతుకూరి రవి, కాపు సంఘం నాయకులు కంకణాల శంకర్, చిట్టెం అవినాష్, తిరుమల శెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

## 18న చైతన్యతపోవన్ లో శ్రీ శివకేశవ కళ్యాణ మహోత్సవం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నులకపేట కృష్ణనగర్ నందు గల చైతన్య తపోవన్ శ్రీ శివకేశవ పీఠంలో మాతాశివానందవారి నేతృత్వంలో హరిహర ప్రీతికర కార్తీక మాసశివరాత్రి ఈ నెల 18వ తేదీ మంగళవారం సాయంత్రం 5గంటలకు శ్రీ శివాసుందరేశ్వరస్వామికిబీ శ్రీరాధాకృష్ణులకు ప్రతిష్టాత్మకంగా కళ్యాణ మహొత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు చైతన్యతపోవన్ లో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాతాశివానంద సరస్వతి, శివకళ్యాణం ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. 'విశ్వశాంతి కోసం, ఆది దంపతుల కళ్యాణం మనం చేసుకోవడం ద్వారా విశ్వానికి, అందునా ఈ కళ్యాణంలో భాగస్వాములై ఏయే దంపతులువుంటారో వారికి వైవాహిక జీవితంలో చక్కని భార్యాభర్తల మధ్య ఏ సంబంధంవుంటే యావత్ సమాజం, వాళ్ల కుటుంబం కూడా శాంతిగా, సుఖంగా, ఆనందంగా వుంటుందో ఆ ప్రయోజనాన్ని అందిస్తుందీ దేవీదేవతల కళ్యాణం' అని మాతాశివానంద సందేశమిచ్చారు. అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీ శివకేశవుల అనుగ్రహంతో సర్వాభీష్టములను పొందాలని ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మాసశివరాత్రి నాడు కళ్యాణమనేది అత్యంత అపురూపమైన గడియలు అని, ఆ రోజున మంగళగిరి, విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేయాలని ట్రస్టు బోర్డు ప్రతినిధులు కోరారు. కళ్యాణం ఉచితంగా చేయిస్తామని, ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. అయితే, ద్రవ్యాలలిస్టు తెలియజేస్తామని ఆ ప్రకారం దంపతులు తెచ్చుకోవాలని, అలాగే సంప్రదాయ వస్త్రధారణతో రావాలని సూచించారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తులు వెయ్యి నుంచి 2వేల మందికి అన్నప్రసాద ఏర్పాట్లుచేస్తున్నట్లు చెప్పారు. వివరాలకు సెల్ నం: 98485 20207ను సంప్రదించాలని సూచించారు. మీడియా సమావేశంలో శ్రీ చైతన్య తపోవనం ట్రస్టు బోర్డు సభ్యులు తమ్మిశెట్టి జానకి దేవి, కె.రజనీదేవి, గుత్తికొండ ధనుంజయరావు, మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్ఠి, కొండేటి రవితేజ, సీహెచ్ ప్రసన్నకుమార్, పారేపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను గ్రామస్థాయికి తీసుకొచ్చిన మౌలానా






శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** గ్రామస్థాయి వరకు విద్యావ్యవస్థను తీసుకెళ్ళి, విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన స్వాతంత్ర సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకమని శాసనసభ్యులు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక కార్యాలయం నందు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ మౌలానా జాతీయ వాదస్ఫూర్తిని గుర్తు చేశారు. ఆయన జయంతిని కేంద్ర ప్రభుత్వం విద్యా దినోత్సవం గా ప్రకటించటం ఆయన సేవలకు తార్కాణం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ వార్డు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టీచర్ మస్తాన్ ఐటిఐ కళాశాలలో..**

పట్టణంలో అచ్చంపేట రోడ్డు నందు గల టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైనార్టీ వెల్ఫేర్ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా భారతదేశ మొదట విద్యాశాఖ మంత్రివర్యులు స్వాతంత్ర సమరయోధులు మౌలానాలి అబుల్ కలాం ఆజాద్ 136 జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణానికి చెందిన డా.సురేష్ గుంటి (వెల్ కేర్ ఫిజియోథెరపీ క్లినిక్ సెంటర్) మాట్లాడారు. టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ సిబ్బంది దయాసాగర్, హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మండల గ్రామాల్లో పొలం పిలుస్తుంది

ఎం.ఏ.ఓ.ఆర్. విజయ్ బాబు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు, కంఠంరాజు కొండూరు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఆర్ .విజయబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతుల పంట పొలాలను సందర్శించి పంటలో తెగులు ఆశిస్తున్నట్లు తెలిపారు. పంటలకు తెగులు సంభవించినప్పుడు కంకులలో గింజలు తొలిదశలో ముదురు నారింజరంగు, రెండవ దశలో నలుపు రంగులో మారతాయని వీటి నివారణకు ట్రోఫీకోనోజోల్ మందును 200 మిల్లీమీటర్ల ఎకరానికి పిచికారి చేసుకోవాలి సూచించారు .ఈకార్యక్రమంలో విస్తరణాధికారి సిహెచ్ .ప్రజ్ఞాన్ బాబు, వి ఏ ఏ చంద్రశేఖర్ ,ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతులు పీఎం కిసాన్ 21వ విడత నగదు బదిలీ కొరకు ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ,దీనికోసం సమీప కామన్ సర్వీస్ సెంటర్ రైతు సేవా కేంద్రం, లేదా పిఎం కిసాన్ మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆర్ విజయబాబు తెలిపారు.

# పాలకులు మారుతున్నా మారని రైతు బతుకు

-రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నా శివశంకర్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** పాలకులు మారుతున్నా రైతాంగ సమస్యల పరిష్కారం గాని, రైతులకు మద్దతు ధర గాని లభించక రైతుల పరిస్థితి దుర్భరంగానే కొనసాగుతున్నదని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నా శివశంకర్ పేర్కొన్నారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజ లో ప్రజాసంఘాల కార్యాలయం వద్ద రైతు సంఘం మండల మూడవ మహాసభ మంగళవారం జరిగింది. సభకు సంఘ మండల కార్యదర్శి తమ్మా ప్రసాద్ రెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా గండికోట బాబు వరప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జొన్నా శివ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతాంగ సంక్షేమం అంటూ ప్రగల్బాలు పలుకుతున్నారే తప్ప ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష హోదా ఉన్న సమయంలో వారికి రైతులు గుర్తుకొస్తారని మద్దతు ధర అంటూ గొగ్గోలు పెడతారని ఎన్నికల్లో గెలిచాక బోడి మల్లన్న సామెతగా వ్యవహరిస్తున్నారని వివరించారు. 2014లో మోడీ రైతులకు మద్దతు ధరను ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి తర్వాత మరిచి రైతులకు వ్యతిరేకంగా నిలిచిన సంగతి తెలిసిందే అన్నారు. మద్దతు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. పల్నాడు జిల్లాలో మిర్చి రైతులు ధరలు పడిపోవడంతో యువ రైతులు ముగ్గురు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుర్తు చేశారు. ట్రంపు సుంకాల కారణంగా రొయ్యల ఎగుమతి తగ్గిపోయి ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస స్పందన లేకపోవడం విచారకరమన్నారు. ఏలూరు ప్రాంతంలో కోకో పంట, పామాయిల్ పంట, ఉల్లి, అరటి వంటి పంటలకు కనీస మద్దతు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పత్తి రైతుల దయనీయంగా ఉందన్నారు. గతంలో సీసీఐ ల ద్వారా కొనుగోలు ఏ మేరకు జరిగాయో అందరికీ తెలిసిందే అన్నారు. ఎన్నికల ముందు పాల పోషక యూనిట్లను పెట్టి పాడి రైతులను ఆదుకుంటామని కూటమి నేతలు చేసిన వాగ్దానం మరిచారని అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం అనేకమార్లు పోరాటాలు చేయడం జరిగిందన్నారు. పసుపు యార్డు దగ్ధమైనప్పుడు రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగిందని తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతూ అనేక ఆందోళనలో చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం రైతుల పక్షాన నిలవడం లేదన్నారు. ట్రంప్ సుంకాలను విధిస్తుంటే మోడీ ప్రభుత్వం ఎదుర్కొని నిలబడాల్సింది పోయి దాసోహం అంటూ కాళ్ల బేరానికి వెళ్లి బలవంతంగా ముడి చమురు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. స్మార్ట్ మీటర్లు పెట్టమని, అవి పెడితే పగలగొట్టండంటూ చెప్పిన నేత నేడు స్మార్ట్ మీటర్ల ను ఎందుకు బిగిస్తున్నారని ప్రశ్నించారు. రైతుల సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకోవడం కాదని మద్దతు ధరలు కల్పించడం, రైతుల ఆత్మహత్యలను నివారించడం, వారి సంక్షేమానికి కృషి చేయడం ముఖ్యమన్నారు. నిబంధనల పేరుతో తుఫాను కు నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంలో జాప్యం చేయడం తగదు అన్నారు. తొలత రైతు సంఘ జెండాను నాయకులు ఆళ్ల సాంబిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ములక శివ సాంబిరెడ్డి, వల్లూరు భారతి, డి. వెంకటరెడ్డి, బి కోటేశ్వరి, ఈదా ప్రతాపరెడ్డి, దుర్గా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ మండల టౌన్ కన్వీనర్లుగా ప్రమాణస్వీకారం చేయించిన శాసనసభ్యులు

**గురజాల మేజర్ న్యూస్ :** టౌన్ ప్రెసిడెంట్ గా ప్రమాణస్వీకారం చేసిన ఆకుల పిచ్చయ్య గుప్తా మరియు మిగతా బూత్ కన్వీనర్లు మండల వార్డు కన్వీనర్లు వివిధ హోదాల్లో ఉన్నటువంటి వారిని గౌరవ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమం లో టీడీపీనాయకులు నేలవెల్లి బోల్లయ్య శ్రీరామ్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ అడపా శీను పాల్గొన్నారు.




## సామాజిక వర్గాలకు సముచిత స్థానం

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ నామినేట్ పదవులు లభించాయని మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లో ఆయన మాట్లాడుతూ చిన్న పరిశ్రమల రాష్ట్ర డైరెక్టర్ గా గుడిపూడి చినరాజుకు రావడం ఆనందదాయకమని అన్నారు.ఎస్సీ,ఎస్టీ, బిసి,కాపు,మైనార్టీలకు సమచిత స్థానం లభించిందని అన్నారు. ఈ సందర్భంగా అందరి సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్తిమల్ల రమేష్, ఆంజనేయులు, అప్పారావు, లీలావతి, గోపాల్ రావు, సత్యం, బాబురావు, ముంతాజ్, అజుముల్లా,సర్పంచ్ రాజు, కంచర్ల సుధాకర్, సరిపూడి కుమారి, పాటిబండ్ల యోహాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన

- సమన్వయకర్త డాక్టర్ గజ్జల - వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఉద్యమ కార్యాచరణకు ఇచ్చిన పిలుపుమేరకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో వైయస్సార్సీపి లీగల్సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ముందుగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు యం.ఏడుకొండలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేదవారికి వైద్యాన్ని వైద్య విద్యను దూరం చేస్తున్నారని విమర్శించారు. ప్రైవేటీకరణను ఆపేంతవరకు ప్రజల తరపున వైఎస్ఆర్సిపి పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు రోళ్ళ మాధవి , సీనియర్ న్యాయవాదులు రాజారపు శివనాగేశ్వరరావు , ఈ.ఎల్లారెడ్డి , ఎంవి సుబ్బారెడ్డి , చిట్టా విజయ భాస్కర్ రెడ్డి , సయ్యద్ రహీం, అంకాళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు శ్రీ కాకతీయ జూనియర్ కాలేజీ విద్యార్థులు ముందడుగు

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** శ్రీ కాకతీయ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల జాతీయ విద్యార్థి సేవా విభాగం విద్యార్థులు ఈనెల 10 వతేదీ నుండి 16 వరకు లగడపాడు,స్నెగండ్ల గ్రామాల్లో గ్రామ సర్పంచ్ తో పాటు అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చేస్తూ అనేక అంశాలపై ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి తమవంతు సహకారం అందించాలని అలాగే ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ఎంతోమందికి అవగాహన కల్పించే అవకాశం కల్పిస్తారని కోరారు.

# మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ నందమూరి తారక రామారావు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు గురజాల నియోజకవర్గంలోని “మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల” ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్ రెడ్డి పాల్గొని గురజాల నియోజకవర్గంలోని “మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల” ప్రమాణ స్వీకారం చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందు తెలుగుదేశం పార్టీ జెండాని ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వ విఖ్యాత పద్మశ్రీ నందమూరి తారక రామారావు ప్రతిమ కి పూలమాలలు వేసి నివాళులర్పించటం జరిగింది. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. “మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల” ప్రమాణ స్వీకారం అనంతరం కేక్ ని కట్ చేసిన పదవులు పొందిన అందరికీ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ , గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అభినందనలు తెలపడం జరిగింది. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన మండల, గ్రామ, క్లస్టర్, బూత్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎంపిక ఒకరో ఇద్దరో కూర్చుని ఎంపిక చేసినవి కాదని, గ్రామాల్లోని వార్డులోని కార్యకర్తల అభిప్రాయాల మేరకు చర్చించి తీసుకున్న నిర్ణయం అన్నారు. పద్ధతి ప్రకారం అందరి అంగీకారంతో వీరిని నియమించటం జరిగిందన్నారు. ఈరోజు స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి, ఆ యొక్క స్వాతంత్ర సమరయోధుడిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరు న్యాయబద్ధంగా వ్యవహరించాలని హితవు పలికారు. బూత్ స్థాయి నుండి మండల క్లస్టర్ నియోజకవర్గం స్థాయిలోఅందరూ కలసి కట్టుగా పనిచేసినపుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. కొమ్మలపాటి శ్రీధర్ మాట్లాడుతూ పదవులు పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ ప్రతిష్టతకు అభివృద్ధికి బాధ్యత వహించాల్సిన పరిస్థితి ఉందన్నారు. యువతకు భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో జాతీయ ప్రధాన కార్యదర్శి అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారన్నారు. ప్రతి ఒక్క తెలుగుదేశం నాయకుడు కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ జెండా,తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పార్టీ కమిటీలు అన్నీ కూడా పార్టీ ఇచ్చిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం



కావాలని అన్నారు. గురజాల నియోజకవర్గంలోని పార్టీ కమిటీలు ఏబాధ్యత అప్పజెప్పినా అందరూ బాధ్యతగా సమన్వయంతో నిర్వహిస్తున్నారని అభినందించారు. పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా రెండు, మూడు స్థానాల్లో నియోజకవర్గం ఉంటుందన్నారు. ఆత్మగౌరవయాత్ర, యువగళం వంటి పార్టీ కార్యక్రమాలలో సైతం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గమే రాష్ట్రంలోనే రెండు, మూడు స్థానాలలో నిలిచి, గురజాల నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. అటువంటి నాయకులు కార్యకర్తలు గురజాల నియోజకవర్గంలో ఉండటం తెలుగుదేశం పార్టీకి హుందాతనమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలకు ఉద్యమమే పరిష్కారం

## - ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ సమస్యలకు ఉద్యమించడమొక్కటే పరిష్కార మార్గమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భావి భారత పౌరులను తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమంతో పాటు తమ భవితవ్యంపై కూడా శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా నియమితులైన సిద్దెల ప్రేమ్ సాగర్, శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థి, యువజనులే కాక అన్ని ప్రభుత్వ రంగాలలోని ఉద్యోగులు, కార్మికులు కూడా అనేక రకాల సమస్యలతో సతమతం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఉపాధ్యాయులు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలేమీ అమలు కాక ఇప్పటికే ఉపాధ్యాయులు ఒక విడత పోరుబాట పట్టిన సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. గత నెల 7వ తేదీన జరిగిన ఛలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పోటెత్తిన తీరే ప్రభుత్వ వ్యతిరేక వైఖరికి అద్దం పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, లీగల్ సెల్ రాష్ట్ర నేత పోలూరి వెంకటరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్చు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**పోకలకు అప్పిరెడ్డి పరామర్శ..**

మాతృ వియోగం పొందిన మాజీ గవర్నమెంట్ ప్లీడర్ పోకల వెంకటేశ్వర్లును శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పరామర్శించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. పోకలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, లీగల్ సెల్ రాష్ట్ర నేత పోలూరి వెంకటరెడ్డి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, పోకల వసంత్, ఆలా కిరణ్, రబ్బానీ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు



# పాత పాట మదేవస్థానంలో అన్నదానం

**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా గురజాల శ్రీ పాత పాటమ్మ దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు వృద్ధులకు స్మైల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది ,ఈవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ గురజాల సబ్ జైలర్ సూపర్నెంట్ రామారావు పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు , ఈ అన్నదాన కార్యక్రమానికి గురజాల పట్టణానికి చెందినటువంటి కోదాటి మణిదీప్ కార్తీక మాసం సందర్భంగా అన్నదానానికి సహాయ సహకార లు అందించారు, ఈ సందర్భంగ గురజాల స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని అలానే స్మైల్ ఫౌండేషన్ గురజాలలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, స్మైల్ ఫౌండేషన్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బండి రవి , నెంబర్ గుండా సైదారావు కటికల నాగేశ్వరరావు, కొప్పురావూరి సతీష్ , కనకం హనుమంతరావు పాల్గొన్నారు.

# పలు జిల్లాల గ్రామాలకు ఇన్సెంటివ్‌ల ప్రధానం

**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రూరల్ మండల పరిధిలోని వెంగళాయ పాలెం లో జరిగిన వాటర్ షెడ్ మహోత్సవ్ కార్యక్రమంలో వాటర్ షెడ్ జన్ భగీరథి కప్ 2025 బహుమతులులో మన జిల్లాలో బహుమతులు కైవసం చేసుకున్నాయి. చెరుకు వారి పల్లి ప్రాజెక్టు (చిత్తూరు జిల్లా), మర్రి కొమ్మ దిన్ని ప్రాజెక్టు ( శ్రీ సత్య సాయి జిల్లా) టి సుండుపల్లి ప్రాజెక్టు ( అన్నమయ్య జిల్లా) తువ్వా పాడు ప్రాజెక్ట్ (ప్రకాశం జిల్లా) , మెరకమూడియం ప్రాజెక్టు (విజయనగరం జిల్లా), మారెళ్ళ ప్రాజెక్ట్ (ప్రకాశం జిల్లా), గంగాలమ్మ చెరువు ప్రాజెక్టు (శ్రీ సత్య సాయి జిల్లా) లకు 20 లక్షలు చొప్పున ఇన్సెంటివ్ నిధలను కేంద్ర గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, రైతు సంక్షేమం శాఖామంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర గ్రామీణ మరియు టెలికం శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నజీర్ గల్లా మాధవి రామాంజనేయులు తెనాలి శ్రావణ్ కుమార్ జడ్పీ చైర్పర్సన్ అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.







# నృసింహుని సన్నిధిలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు చైర్మన్ పూజలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయంలో మంగళవారం హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు చైర్మన్ దాసరి శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దిగువ క్షేత్రంలో లక్ష్మీనరసింహునికి, రాజ్యలక్ష్మీ అమ్మవారికి పూజల అనంతరం ఎగువ సన్నిధి పానకాల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు, వేద అశీర్వచనాలు అందజేశారు.

# స్టాంప్ పేపర్ అమ్మకాల్లో భారీ అవినీతి..!

మొదటి పేజీ తరువాయి

తెలుస్తాయి అంటూ రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు చర్చించుకోవడం కోస మెరుపు. జిల్లా రిజిస్ట్రార్ నిస్సహైదున అలుసుగా తీసుకున్న జిల్లా లోని రిజిస్ట్రేషన్ కార్యాలయ ఉద్యోగులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.




## ప్రతి పనికీ స్టాంపు పేపరే కీలకం..

భూములు, స్థలాలు, ఇళ్లు, క్రయ విక్రయాల్లోనూ, హామీ పత్రాల విషయంలోనూ, ఇల్లు, స్థలాలు, వ్యవసాయ భూముల లీజుకు, అద్దెకు ఇచ్చే అంశం లోనూ, తాకట్టు, మార్టిగేజి అంశంలోనూ, అగ్రిమెంట్ల కోసమూ, సొసైటీ రిజిస్ట్రేషన్ ల కోసం, ఒప్పంద పత్రాల కోసం, బంగారం తనకా రసీదులు పోగొట్టుకున్న సందర్భంలోనూ ఇలా అనేక సందర్భాలలో స్టాంపు పేపర్ల అవసరం కీలకంగా ఉంటుంది. గతంలో రూ 10 నుండి 20 రూపాయలు స్టాంపుకు అదనంగా ఐదు రూపాయలు, 50 రూపాయలు స్టాంపుకు ?10, 100 రూపాయల స్టాంపుకు 20 రూపాయలు అదనంగా వసూలు చేసేవారు. ఇప్పుడు ప్రభుత్వం మార్చిన నియమ నిబంధనలను సాకుగా చూపెడుతూ ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. స్టాంపు పేపర్ లేనిదే ఇరు వర్గాలు, రెండు పార్టీలు, ఇద్దరు వ్యక్తుల మధ్య కొన్ని రకాలైన ఆర్థికపరమైన అంశాలలోనూ, క్రయ విక్రయాలకు సంబంధించినవి ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలైన కార్యకలాపాలకు స్టాంపు పేపర్లు కీలకంగా మారడంతో చిన్న అమౌంట్ ల రూపేనా భారీ అవినీతి జరుగుతుందని తెలుస్తోంది. దీన్ని అరికట్టాల్సిన బాధ్యత జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులది, సబ్ రిజిస్టార్ లదే. వారు ఎందుకు మిన్న కుండి పోతున్నారో అమాత్యుల వారికే ఎరుక.!

### ప్రైవేటు వెండర్లు రూ.20 స్టాంపుకు రూ.50 వసూలు చేసి 5 నిమిషాల్లో చేతికి..

స్టాంప్ రిజిస్టార్ కార్యాలయం వద్ద ఉండే ప్రైవేట్ వండర్ల వద్ద స్టాంపులు కొనుగోలు నిమిత్తం వెళ్లిన వారికి ఐదు నిమిషాల్లోనే చేతికి స్టాంపులు అందుతున్నాయి. ప్రైవేట్ వండర్ల వద్ద కూడా అవినీతి భారీగానే ఉంటుంది. ?20 స్టాంపు కొనుగోలుకు 50 రూపాయలు తీసుకుంటున్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తే ఖర్చులు ఉన్నాయని, అన్నిచోట్ల అంతే అమ్ముతున్నారని సమాధానం ఇస్తున్నారు. స్టాంపు అమ్మకాల విషయంలో స్టాంపుల పై ముద్రించిన ధరకే అమ్మ కాలు చేయాల్సి ఉంటుంది. కొత్తగా మారిన నిబంధనలను ప్రజలకు వివరించి చెప్పడానికి రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులు విముఖత చూపిస్తున్నారు. ప్రైవేట్ వెండర్లు ఎవరైనా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అదనంగా వసూలు చేసినట్లు తెలిస్తే వెంటనే వారి లైసెన్స్ రద్దు చేయాల్సి ఉంటుంది. ఆ విధానాన్ని అమలు చేయడంలోనూ అవినీతి పరాకాష్టకు చేరిందని చెప్పుకుంటున్నారు.

### స్టాంపుల అమ్మే బాధ్యత నుండి తప్పుకున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలు..


రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయ ఉద్యోగులు వారు చేయాల్సిన పనులను స్టాంప్ వెండర్లకు అప్పగించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సర్వర్ బిజీగా ఉందని, ఆన్లైన్ అవ్వట్లేదని, ఈ చలానా కట్టాలని, రిజిస్టర్ గారు బిజీగా ఉన్నందున ఇండెంట్ పెట్టడం లేట్ అవుతుందని, 20 రూపాయలు స్టాంపు పెపర్ కొనుగోలు చేసిన 50 రూపాయల చలానా తీయాల్సి ఉంటుందని, యూజర్ ఛార్జిలు ఉంటాయని ఇలా అనేక కారణాలను చూపెడుతూ క్రేయ విక్రయిదారులను, స్టాంపు గునుగోలుదారులను అయోమయానికి గురి చేస్తున్నారు. ఇన్ని సమస్యలు మేం పడలేం అని పారిపోయేలా సలహాలు ఇస్తున్నారు. మొండికి పడి నేను రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని స్టాంపులు కొనుగోలు చేస్తాను అని చెబితే అనధికారికంగా అదనపు సుంకాలు వేయించి, గంటపాటు లేట్ చేయించి, విసిగి పుట్టించి, ఆ తర్వాత కావాల్సిన స్టాంపులు సబ్ రిజిస్టర్ ద్వారా సంతకాలు చేయించి ఇచ్చి పంపిస్తున్నారు. ఇలా ఒక మారు స్టాంపులు కొనుగోలు చేసిన వ్యక్తి మళ్లీ సదరు కార్యాలయంలో స్టాంపు కొనుగోలు చేయాలంటే బెంబేలెత్తిపోయే పరిస్థితి గుంటూరు జిల్లాలో నెలకొంది.

### స్టాంపు వెండర్లదే హవా...

గుంటూరు జిల్లాలోని దాదాపు ఈ 12 సబ్ రిజిస్టార్ కార్యాలయాలలో అందరూ అధికార తీరు ఒకే రకంగా విధులు నిర్వహించడం, స్టాంప్ వెండర్లకు పెద్దపీట వేయడం చూస్తుంటే అవినీతి చేయడంలోనూ అధికారులు ఏక వాక్య పరిపాలన చేసిన విధంగా ఒకే మాటతో, ఒకే విధానంలో ముందుకు సాగుతూ ఉండడం గమనార్హం.



పాత స్టాంప్ జిస్టర్ ఆఫీస్‌లో కొనుగోలు చేసినది



కొత్త స్టాంప్ ప్రైవేటు వండర్ వద్ద కొనుగోలు చేసినది

### 20 స్టాంపు కొనుగోలుకు రూ. 50 చలానా.. బాధితుడు నాయక్....

గుంటూరు నగర పరిధిలో ఉన్న కొరిటపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం, నల్లపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దకు వెళ్లిన బాధితులకు వింతైన పరిస్థితి ఎదురైంది. నల్లపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్టాంపులు ఎక్కడ దొరకవు బయట తీసుకోండి అనే సమాధానం రావడంతో అవకవ్వడం కొనుగోడుదారుని వంతైంది. రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో స్టాంపులు దొరకపోవడం ఏమిటి అని ప్రశ్నించిన సదరు బాధితునికి అమర్యాదత కూడిన సమాధానం ఎదురయింది. ఇక లాభం లేదని అక్కడినుండి గుంటూరులోని కొరిటిపాడు లో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దకు రాగా అక్కడ కూడా దాదాపుగా ఇదే రకమైన సమస్య ఎదురయింది. మర్యాదగానే సమాధానమిచ్చినప్పటికీ ఇరవై రూపాయలు స్టాంపు కొనుగోలు చేస్తామంటే 50 రూపాయల చలానా కట్టాలనే సమాధానం వచ్చింది. ఇదేంటి అని ప్రశ్నించగా ప్రభుత్వ నిబంధనలు అలా ఉన్నాయి. మేమేమీ చేసేది లేదు. మేము స్టాంపులు అమ్మాలంటే ఆన్లైన్లో చలానాలు తీయాలి, మేము డబ్బులు నగుదు రూపేణా తీసుకోకూడదు. మేము బిజీగా ఉన్నాము. ఇండెంట్ ప్రక్రియ పూర్తి చేయాలి. కొద్దిసేపు కూర్చోండి. యూజర్ చార్జీల ప్రక్రియ ముగిసిన తరువాత సబ్ రిజిస్టార్ సంతకాలతో మీకు స్టాంపులు అందజేయబడతాయని వినమ్రంగానే సమాధానం చెప్పడం జరిగింది. ఒక్క స్టాంపు అవసరమైనప్పటికీ చేసేది లేక రెండు స్టాంపులు 20 రూపాయల చొప్పున కొనుగోలు చేసి బయట వ్యక్తి ద్వారా రూ. 100 చలానా ఆన్లైన్లో కట్టించి ఆ తరువాత ఆ ప్రూఫ్ ను సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అందజేయగా అక్కడ మరో అరగంటకు స్టాంపులు చేతికి అందాయని, 40 రూపాయల స్టాంపులకు 100 రూపాయలు చెల్లించినట్లుగా బాధితుడు నాయక్ పేర్కొన్నారు.

## 4 స్టార్ హొటల్ వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తుళ్లూరు మండలంలోని శాఖమూరు గ్రామంలో నిర్మించిన దాసపల్లా 4-స్టార్ హొటల్ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ సుమారు 200 కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మించబడింది. ప్రత్యక్షంగా 400 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనుంది. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ సీఈవో ఏపిటిడిసీ ఎండీ అమ్రపాలి కాటా ఐ.ఏ.ఎస్., జాయింట్ కలెక్టర్, గుంటూరు ఆశుతోష్ శ్రీవాస్తవ ఐ.ఏ.ఎస్., దాసపల్లా గ్రూప్ ఆఫ్ హొటల్స్ ఛైర్మన్ ఎండీ శ్రీ మందవ రఘువేంద్రరావు, ఇతర ప్రముఖులు మరియు ప్రాంతీయ అధికారులు పాల్గొన్నారు. ఈ హొటల్ ద్వారా స్థానిక ఆర్థికాభివృద్ధికి, కొత్త ఉద్యోగావకాశాలకు, పర్యాటక రంగంలో పెట్టుబడులకు దోహదం కలిగే అవకాశం ఉంది. ఈ విధంగా దాసపల్లా హొటల్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో ప్రతి ఒక్కరినీ ఆకర్షించే కేంద్రంగా మారనుంది. అధికారులు నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సాంస్కృతిక వికాసానికి జలమే ఆధారం

మొదటి పేజీ తరువాయి

కొండవాగు నీటి ప్రవాహం ఈ చెరువుకు ప్రధాన నీటి వనరు. చెరువు వద్ద స్థానిక విఘ్నేశ్వరుడు, పోలేరమ్మ అమ్మవారి, ఆలయాన్ని మంత్రులు, అతిథులు దర్శించుకున్నారు. నక్షత్ర వనంలో మొక్కలను నాటారు. వాకింగ్ ట్రాక్ పై నడిచి పరిశీలించారు. పునరుద్ధరించిన బావిని, చిన్నారులకు ఏర్పాటు చేసిన పార్కు, వ్యాయామానికి ఏర్పాటు చేసిన పార్కును, ఓపెన్ ఎయిర్ థియేటర్ ను పరిశీలించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ సాంస్కృతిక వికాసానికి జలమే ఆధారమన్నారు. వాటర్ షెడ్ కార్యక్రమం, ప్రధాన మంత్రి సించయతీ యోజన ప్రధాన మంత్రి ప్రేరణతో అమలు చేయడం జరుగుతుందన్నారు. వెంగళాయపాలెంలో పురాతన చెరువును పునరుద్ధరించడం జరిగిందని అన్నారు. జల సంరక్షణ కార్యక్రమాలు వలన భూగర్భ జలాలు పెరగడమే కాకుండా మట్టి సారవంతంగా మారుతుందని చెప్పారు. భూగర్భ జలాలు ఉపరితల నీరు ఎక్కువ అవుతుందని పేర్కొన్నారు. జల సంరక్షణ కార్యక్రమాలు వలన సుస్థిర ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, నసీర్ అహ్మద్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం శశిభూషణ్ కుమార్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె. షణ్ముఖ కుమార్, జాయింట్ కమిషనర్ శివరాం, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్

మొదటి పేజీ తరువాయి



వెంకట్రామిరెడ్డి తనపై అక్రమంగా హత్య కేసు బనాయించి ఇబ్బందులకు గురిచేశాడని, దీంతో తీవ్రంగా నష్టపోయానని సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం శిరిగారిపల్లికి చెందిన కే.రవీంద్ర మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

-మాజీ సైనికుల సేవలను గుర్తించి కడప నగరం లేదా చింతకొమ్మదిన్నె మండలంలో 250 మంది మాజీ సైనికుల కుటుంబాలకు ఉచితంగా లేదా, ప్రభుత్వ నామమాత్రపు ధరతో పదెకరాల స్థలాన్ని కేటాయించి అండగా నిలవాలని కడపకు చెందిన జై జవాన్ మూచ్యువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

- అనంతపురం జిల్లా గుంతకల్లు 7వ వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన సురేష్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. రోడ్లు, డ్రైనేజీ సదుపాయం కల్పించడంతో పాటు విద్యా సదుపాయాలు మెరుగుపర్చాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

- వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన 4.86 ఎకరాల వ్యవసాయ భూమిని వైసీపీ నేతలు ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని కడప జిల్లా వేముల మండలం నల్లచెరువుపల్లెకు చెందిన కస్తూరి రామన్న మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. తమ భూమిని సాగుచేయకుండా అడ్డుకుంటున్నారని, సర్వే నిర్వహించేందుకు వచ్చిన అధికారులను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తమ భూమిని తిరిగి అప్పగించాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

- పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఏఎస్ఆర్ జిల్లా దేవీపట్నం, పూడిపల్లికి చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. దేవీపట్నంలో పునరావాస కాలనీ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పించాలని కోరారు.

## రైతు సేవలో తరించేందుకు గ్రామాల బాట పట్టనున్న యార్డు అధికారులు, పాలకవర్గం

మొదటి పేజీ తరువాయి



క్రయవిక్రాలు జరిపేందుకు శ్రీకారం చుట్టనున్నారు . వ్యాపార వర్గాలు రైతు వద్దకే వెళ్లి కొనుగోలు చేయడంతో యార్డుకు వచ్చే రైతన్నల సంఖ్య తగ్గి పసుపు లావాదేవీలు తగ్గుముఖం , పట్టాయి. ఈ నేపథ్యంలో నేరుగా గ్రామాల బాట పట్టి రైతులు వద్దకే యార్డు పాలకవర్గం, అధికారులు వెళ్లి కొనుగోలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. యార్డు అధికారులు పాలకవర్గం తీసుకునే నిర్ణయంతో పసుపు లావాదేవీలు పెరగడంతో పాటు ,ధరలు పలికి సుదూర ప్రాంతాల రైతులు యార్డుకు వచ్చే అవకాశం ఉంటుందనే అభిప్రాయం యార్డ్ ఉన్నతశ్రేణి కార్యదర్శి జెవి సుబ్బారావు, పాలకవర్గం భావనల ద్వారా. అభిప్రాయం కలుగుతుంది. యార్డు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నూతన పాలకవర్గం,యార్డ్ అధికారులు ముందు చూపుతో గ్రామాల బాట పడితే యార్డు ఆదాయం పెరగడంతో పాటు రైతుకు, పనిచేసే హమాలీలకు ఎంతో మేలు . కలుగుతుందనడంలో ఎటువంటి అతిశ.యో నూతన పాలకవర్గం, నూతన అధికారి తీసుకునే నిర్ణయంతో రానున్న నూతన ఏడాదిలో యార్డు పసుపు శోభతో కళకళలాడుతుందేమో వేచి చూడవలసిం.దే.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను అడ్డుకునేందుకు మరింతగా ఉద్యమిస్తాం


## – దాచేపల్లి లో నిరసన ర్యాలీ –మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** గడిచిన ఐదేళ్లలో పేదలకు ఉచితంగా వైద్యం,వైద్య విద్య అందించాలనే దృక్పథం తో రాష్ట్రంలో గతం లో ఎన్నడూ లేని విధంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీ,హస్పటల్స్ నిర్మాణాలు చేపడితే,పేద ప్రజలకు మంచి చేద్దామనే ఆలోచన లేని ఈ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు పావులు కదపటం దుర్మార్గమని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ధ్వజమెత్తారు.ఈ మేరకు మంగళవారం దాచేపల్లి, నారాయణపురం లోని వైసిపి కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసన కార్యక్రమం పోస్టర్లు అవిష్కరణ అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం పై ఘాటు విమర్శలు సంధించారు.72 ఏళ్ళ చరిత్ర లో గత ప్రభుత్వాలు అన్ని కలిపి రాష్ట్రంలో 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మిస్తే, ఐదేళ్ళు ముఖ్యమంత్రి గా చేసిన జగన్మోహన్ రెడ్డి ఏకం గా 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చి వాటిలో 5 కాలేజీ, హస్పటల్స్ పూర్తి చేసి, మిగిలినవి నిర్మాణాలు జరుగుతున్న క్రమం లో అధికారం లోకి వచ్చిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేపట్టడం సిగ్గు చేటన్నారు.జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఉచిత వైద్యం, వైద్య విద్య అందించాలనే సంకల్పిస్తే కేవలం దోచుకోవడం పైనే దృష్టి పెట్టిన కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తుందని మహేష్ రెడ్డి ధ్వజమెత్తారు.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను అడ్డుకునేందుకు వైసిపి అనేక రూపాల్లో పోరాటం చేస్తుందన్నారు.కలెక్టరేట్ ల వద్ద నిరసన, గ్రామాల్లో రచ్చబండ ద్వారా కోటి సంతకాల సేకరణ తో పాటు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను అడ్డుకునేందుకు పోరాటం చేస్తున్నామని, పోరాటం లో భాగం గా పోరాటాల పురిటి గడ్డ దాచేపల్లి లో బుధవారం నారాయణపురం మెయిన్ రోడ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమాల ద్వారా ఈ గుడ్డి, చెవిటి ప్రభుత్వానికి కళ్ళు తెరిపిస్తామని కాసు మహేష్ రెడ్డి పేర్కొన్నారు.కేవలం ఏడాది నుంచి మేం చేసిన సెల్ఫీ ఛాలెంజ్ ల వలనే పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ ను ప్రభుత్వమే నిర్మిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రకటించడం వైసిపి విజయం గా కాసు స్పష్టం చేశారు.విలేకరుల సమావేశం లో నగర పంచాయతీ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య,పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులు షేక్ టామటా సుభాని,కోట కృష్ణ, ఎంపీపీ కందుల జాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మునగా రమాదేవి పున్నారావు, నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్, జక్కా అశోక్, తండా సత్తార్,కొమరాబత్తిన విజయ్, పరిమి బాబు, ముడి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడుకు గౌరవం – రాష్ట్ర ఎస్సీ కమిషన్‌లో సభ్యుడిగా మేకల దాసు నియామకం

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపిన మేకల దాసు



**దుర్గి మేజర్ న్యూస్ :** వెనుకబడిన పల్నాడువాసిగా రాష్ట్ర స్థాయి అత్యున్నత రాజ్యాంగబద్ధమైన పదవిని పొందడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన మేకల భిక్షం అలియాస్ దాస్ అపారమైన సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కోటిమందిలో ఒక్కరికి మాత్రమే లభించే ఈ అవకాశం నా జీవితంలో దేవుడిచ్చిన అద్భుతమైన వరం. ఈ బాధ్యత నా మీద వేసిన నమ్మకానికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తాను అని పేర్కొన్నారు. ఈ నియామకానికి కారణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనపై విశ్వాసం ఉంచి ప్రతి దశలో ప్రోత్సాహం అందించిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ స్థాయికి ఎదగడానికి వెన్నంటి నిలిచి మార్గదర్శనం చేసిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు అందరినీ ఆయన గుర్తుచేసుకున్నారు. మీ అందరి ఆశీర్వాదం, మద్దతు, విశ్వాసం నన్ను ఈ స్థాయికి చేర్చింది. ఇకపై నేను ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిబద్ధతతో సేవలు అందిస్తాను అని మేకల భిక్షం తెలిపారు.ఎస్సీ కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన ప్రాధాన్యాలు సామాజిక న్యాయం, విద్యా అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై కేంద్రీకరిస్తానని చెప్పారు. సమాజంలో అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మేకల దాసు నియామకం తో పల్నాడు ప్రాంత ప్రజల్లో సంతోష వాతావరణం నెలకొంది. స్థానిక ప్రజలు, నాయకులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. పల్నాడుకు గౌరవం తీసుకువచ్చిన దాసు ఈ కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారానికే విద్యుత్ అదాలత్



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్జీవో కళ్యాణమండపంలో విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు తెనాలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల అధ్యక్షత వహించారు. సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, సభ్యులు రమేష్, రామిరెడ్డి లు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. నలుగురు విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను వెంటనే పరిష్కరించారు. వినియోగదారుడి పిర్యాదు మేరకు విద్యుత్ బిల్లు పరిశీలించగా రూ. 88 వేలు ఉన్న బిల్లు రూ. 31 సరిచేసి విడతల వారీగా కట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# బోర్డు డైరెక్టర్ రాపర్ల జగ్గారావును సన్మానించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా



పరిశ్రమ ల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, ముప్పాళ్ళ గ్రామానికి చెందిన రాపర్ల జగ్గారావు ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కీలకమైన పదవిలో నియమితులైనందుకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార కట్టడాలపై ఉక్కు పాదం మోపుతున్న కమిషనర్ పులి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరంలోని అనధికార



కట్టడాలపై ఉక్కుపాదం నగరంలో అనధికారిక నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారులు మంగళవారం పాత గుంటూరు, పెద్దపలకలూరు , గోరంట్ల, హిమనీ నగర్, రెడ్డిపాలెం, బ్రాడీపేట ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగించారు. సిటి ప్లానర్ మాట్లాడుతూ బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ జీవో ప్రకారం 30 ఆగస్టు 2025 తరవాత నగరపాలక సంస్థ పరిధిలో అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాన్ లేకుండా నిర్మాణం చేసిన కట్టడాలను తొలగిస్తున్నారన్నారు. జిఎంసి పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ఈ డ్రైవ్ ప్రతిరోజు జరుగుతుందని, నిర్దేశిత అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టాలని, లేనిపక్షంలో తాము కూల్చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా అనధికార, ప్లాన్ కి విరుద్ధంగా చేస్తున్న నిర్మాణాలను గుర్తించామని తెలిపారు.

# లారీ మీద నుండి పడి కూలీ మృతి

**తెనాలి, మేజర్ న్యూస్ :** లారీపై నుండి పడి కూలీ మృతి చెందిన ఘటన తెనాలి మండలం పరిధిలోని అంగలకుదురు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కోపల్లె, గుడివాడ గ్రామాల నుండి అరటి గెలల లోడుతో ఉన్న లారీ పై కొందరు కూలీలు అన్ లోడింగ్ చేసేందుకు కూర్చున్నారు. లారీ తెనాలి వెళుతుండగా అంగలకుదురు, జేఎంజే కళాశాల మధ్యకు రాగా లారీ పైన ఉన్న కోపల్లెకు చెందిన కాలదుర్గి వెంకయ్య(43) లారీ పై నుండి పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు వైద్యశాలకు పంపారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. వైద్యశాల నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేస్తామని రూరల్ పోలీసులు తెలిపారు.

# ఉపాధ్యాయులు శ్రమించి 10వ తరగతి విద్యార్థుల ఉత్తమ ర్యాంకులకు కృషి చేయాలి

## గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలసికట్టుగా శ్రమించి పదో తరగతి విద్యార్థులందరూ జిల్లాలో మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని, దానికి తగ్గట్టుగా ప్రణాళిక తయారు చేసుకోవాలని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక పేర్కొన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని ఎస్ కే వి ఆర్ ఎన్ హై స్కూల్ ,ఎల్ఎంపి హైస్కూను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న ఎస్ఏ వన్ పరీక్షను పరిశీలించి విద్యార్థులకు పలు సూచన చేశారు. విద్యార్థులను ఎ, బి, సి, డి గ్రేడులుగా విభజించి సి, డి గ్రేడుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారికి మినిమం స్టడీ మెటీరియల్ ద్వారా శిక్షణ ఇవ్వాలని సీవీ రేణుక అన్నారు ఎల్ఎంపి పాఠశాలలో మధ్యాహ్న భోజనములో బల్లి పడిన దని పుకార్లు రావడంతో, సి.వి రేణుక ప్రత్యక్షంగా పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నిర్వహణలో ఎటువంటిలోపం లేదని, పరిసరాలు కూడా చాలా చక్కగా ఉన్నాయని, పాఠశాలలోని అందరు విద్యార్థిని, విద్యార్థులను అడిగి విషయం తెలుసుకోవడం జరిగిందని ఎవరు ఎటువంటి ఫిర్యాదు చేయలేదని, బీసీ హాస్టల్ కి చెందిన ఒక విద్యార్థి గత వారం రోజుల నుండి కడుపు నొప్పితో బాధపడుతున్న విషయాన్ని తమ దృష్టికి రావడంతో వెంటనే సంబంధిత హాస్టల్ అధికారులను పిలిపించి ఆసుపత్రిలో ట్రీట్మెంట్ ఇచ్చే విధంగా ఆదేశించటం జరిగిందనివారు అన్నారు.

# కలాం సేవలు చిరస్మరణీయం



**తెనాలి, మేజర్ న్యూస్ :** రాజ నీతిగ్నుడు, విద్యా వేత్త, స్వతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని పలువురు టీడీపీ నేతలు కొనియాడారు. మంగళవారం రామలింగేశ్వర పేట లోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం ముదావహమని అన్నారు. భారత దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా విద్యా వ్యవస్థలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని అన్నారు. యువత మంచి ఉన్నత చదువులు చదివి ప్రయోజకులవడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, షేక్ నాసర్, మొహిద్దీన్, కరిముల్లా, బాజీ, రబ్బానీ, ఖాసిం, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# బుర్రిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**తెనాలి, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మండల వ్యవసాయాధికారి సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని బుర్రిపాలెం, అర్బన్ పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి సుధీర్ బాబు రబీలో వేసే జొన్న, మొక్కజొన్న విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పని సరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని కోరారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. గ్రేడ్ వన్ ధాన్యం క్వింటాల్ మద్దతు ధర రూ. 2389, సాధారణ రకం రూ. 2369 ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మురళి, విఏఏ శ్రీ విద్య పలువురు రైతులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడు గోపి పై చర్యలు తీసుకోవాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** వెనిగండ్ల గ్రామం పెదకాకాని మండలం గుంటూరు జిల్లా నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ మద్దిన గోపి సారధ్యంలో మాల్కం అండర్ 14, అండర్ 17, అండర్ 19, బాల బాలికల ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలు ఈనెల 7, 8 వ తారీకుల్లో జరిగాయని, వీటి నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన స్కూల్ గేమ్స్ సెక్రెటరీ మద్దిన గోపి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినట్లు వి.ప్రేమ్ సాగర్ విలేకరులతో తెలిపారు. ఫిర్యాదుతోపాటు సదరు వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ విధంగా నిబంధనలను అతిక్రమించారో పూర్తి వివరాలను తెలియజేయడం జరిగిందన్నారు. వాస్తవాలపై విచారించి బాధ్యతలతో పాటు సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకముగా కోటి సంతకాల సేకరణ



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం" మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకముగా కోటి సంతకాల సేకరణ. వినుకొండ కోర్టు భవనము పక్కన. పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ %ూాజ% మెంబర్ లివినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పిలుపు మేరకు రచ్చబండ" కార్యక్రమం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ ఈ కార్యక్రమం లో ప్రముఖ న్యాయవాది %�థ% పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి లి%వీచీ% ప్రసాద్ వినుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు వినుకొండ పట్టణం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు వైఎస్ఆర్పి లీగల్ సెల్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## అన్నా క్యాంటీన్ల మరమ్మత్తులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్న క్యాంటీన్లు, పరిసరాలను అక్షయ పాత్ర సిబ్బంది, జీఎంసి ప్రజారోగ్య సిబ్బంది సమన్వయంతో పరిశుభ్రంగా ఉంచాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం పల్నాడు బస్టాండ్ సమీపంలోని అన్న క్యాంటీన్ను కమిషనర్ పరిశీలించి, భోజనం తీసుకుంటున్న వారితో మాట్లాడి పరిసరాలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చిందని, ప్రతి క్యాంటీన్ పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఫ్లోర్, ట్యాప్ లు, లైట్లు సమస్య ఉంటే సంబందిత నోడల్ అధికారి లేదా ఏఈల దృష్టికి తీసుకురావాలన్నారు. త్రాగునీరు ఉన్న ప్రాంతంలో వృధా నీరు నిల్వకుండా శుభ్రపరచాలన్నారు.

## టీటీడీ పాలక మండల సభ్యులు కుమారులు పుట్టినరోజు వేడుకలు



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** టీటీడీ పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి కుమారులు పిడుగురాళ్ల జడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య, గామాలపాడు గ్రామ సర్పంచ్ జంగా సురేష్ ల జన్మదిన వేడుకలను గామాలపాడు గ్రామంలోని వారి నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన స్టాఫ్ %ఆ% వర్కర్స్ యూనియన్ మరియు కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, గ్రామ ప్రజలు, జంగా యువసేన తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రతి పక్షాలు ఓడిపోయిన ప్రతి సారి ఓటు చోరీ అని మాట్లాడుతున్నాయి

## కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్


**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** దేశంలో ప్రతిపక్షాలు ఓడిపోయిన ప్రతి సారి ఓటు చోరీ అని మాట్లాడటం పరిపాటిగా మారిందని, దేశం మొత్తం ఒకేసారి జరిగితే ఎంతో ఆర్థిక మిగులుబాటు ఉంటుందని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ లు పేర్కొన్నారు.ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ నగర ప్రముఖుల సమ్మేళనం కార్యక్రమం స్థానిక ఎల్విఆర్ క్లబ్ నందు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజనరి ఉన్న నాయకుడు అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ లో హైటెక్ సిటీ నిర్మించి ప్రపంచం మొత్తం తొంగి చూసే విధంగా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతుందన్నారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి బీజేపీ కిసాన్ మోర్చా వారు మెమోరాండం ఇచ్చారు.ఆత్మ నిర్భర్ భారత్ పేరుతో నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో వందేమాతరం గీతం150స%శీ%. వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివి మాధవ్ పేర్కొన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి చౌహాన్ 15సం. లు ముఖ్యమంత్రి, రెండు సార్లు కేంద్ర మంత్రిగా చేసిన శివరాజ్ సింగ్ చౌహాన్ రావడం సంతోషంగా ఉందన్నారు.వందేమాతర గీతంతో దేశాన్ని గతంలో కొంతమంది నేతలు ముక్కలు చెక్కలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగోతు రమేష్ నాయుడు, మట్టా ప్రసాద్, ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్




నారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టుబాకో చైర్మన్ చిడిపోతు యశ్వంత్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూపూడి రంగరాజు, ఎడ్లపాటి స్వరూప రాణి, ఈదర శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, కొత్తూరు వెంకటసుబ్బారావు, దారా సాంబయ్య, యామిని శర్మ, పల్నాడు జిల్లా ఇన్చార్జి కొక్కెర శ్రీనివాస్ యాదవ్, నెల్లూరు జిల్లా ఇన్చార్జి గాజుల వెంకయ్య నాయుడు, భీమినేని చంద్రశేఖర్, డాక్టర్ ఉమాశంకర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, చరక కుమార్ గౌడ్, వైవి సుబ్బారావు జిల్లా ప్రధాన కార్యదర్శిలు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, లాయర్లు, డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్స్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ప్రసాదం కల్తీపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు

### వైసీపీ సమాధానం చెప్పాలంటూ గంధం మల్లయ్య డిమాండ్



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారంపై రాష్ట్ర రాజకీయాల్లో ఉద్రిక్తత నెలకొంది. సీబీఐ%-%సిట్ విచారణలో బయటపడిన నివేదికలు త్రీవ చూపుతున్నాయని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సిబిఐ – సిట్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 2019 నుండి 2024 వరకు ఒక్క చుక్క పాలు సేకరించని ఒక సంస్థ దాదాపు 68 లక్షల కేజీల నెయ్యిని తిరుమల దేవస్థానానికి సరఫరా చేసింది. నాణ్యత పరీక్షల్లో బయట పడకుండా ప్రత్యేక రసాయనాల వినియోగం ద్వారా 250 కోట్ల రూపాయల విలువైన కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ నివేదికలో పేర్కొనబడింది. బ్లాక్‌లిస్టులో ఉన్న కంపెనీకి ఎందుకు కాంట్రాక్ట్ ఇచ్చారనే ప్రశ్నను పవన్ కళ్యాణ్ లేవనెత్తారు. ఈ విషయంపై టీటీడీ మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, అలాగే అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలకు అనుసంధానంగా, వెల్దుర్తి మండల జనసేన అధ్యక్షులు గంధం మల్లయ్య కూడా స్పందించారు. “శ్రీవారి ప్రసాదం వంటి పవిత్రమైన అంశంలో కూడా అవినీతి చెలరేగినట్లయితే అది ప్రజల విశ్వాసంపై దెబ్బ. ఈ విషయమై వైసీపీ నాయకులు మౌనం వీడాలి, ప్రజల ముందుకు వచ్చి నిజాలు చెప్పాలి” అని ఆయన అన్నారు. గంధం మల్లయ్య మాట్లాడుతూ.. “ప్రసాదం అనేది భక్తుల నమ్మకానికి ప్రతీక. దానిలో కల్తీ జరగడం నేరం మాత్రమే కాదు, భక్తుల మనోభావాలను అవమానపరచడమే. పవన్ కళ్యాణ్ లేవనెత్తిన ప్రశ్నలకు వైసిపి వెంటనే సమాధానం ఇవ్వాలి” అని డిమాండ్ చేశారు.

## వినుకొండ సబ్ జైల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారి

**వినుకొండ మేజర్ న్యూస్ :** సబ్ జైలు ను సందర్శించి ఖైదీలతో సమావేశం నిర్వహించి అక్కడ ఉన్నటువంటి ఖైదీ లను వారి యొక్క సమస్యలను ప్రశ్నించి



వారి ఆరోగ్య పరిస్థితులను, జైలులో అందిస్తున్న భోజన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు, జైలు లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలి అని అడిగారు, జైలులో అందిస్తున్న మెను ను పరిశీలించారు. వైద్యం, భోజనం,తదితర విషయాల గురించి ఖైదీ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గది నీ, స్టోర్ రూం నీ తనిఖీ చేసి తగు సూచనలు చేసినారు. న్యాయ వాది నీ ఏర్పాటు చేసుకోలేని వారికి న్యాయవాది నీ నియమిస్తామని, ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే తెలియజేయాలి అని తెలిపారు, ఖైదీలకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలి అనీ చెప్పారు. జైలు ప్రాంగణము ను పరిశీలించి తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమం లో న్యాయమూర్తి సయ్యద్ జియావుద్దీన్ తో పాటు ప్యానల్ అడ్వకేట్ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్ లోక్ అదాలత్ సిబ్బంది, జైలు సిబ్బంది, పాల్గొన్నారు.

## నాపై ఆరోపణలు నిరాధారం

### -మాజీ ఎంపీపీ తుళ్ళి మిల్లి శ్రీనివాసరావు




**పెదకాకాని మేజర్ న్యూస్ :** విలువలతో కూడిన రాజకీయాలకు కట్టుబడి ఉన్న తనపై తెలుగుదేశం పార్టీ వారు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని పెదకాకాని మాజీ ఎంపీపీ తుళ్ళిమిల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రమైన పెదకాకాని లో వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ జలకళ పథకంలో అవకతవకలు జరిగాయని మాపై కేసులు బనాయించారని న్యాయాన్యాయాలు కోర్టులో తేలుతాయని తెలిపారు గత సర్పంచ్ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థిని గెలిపించినట్లు గెలిచిన అభ్యర్థిని ఓడినట్లు తాను చిత్రీకరించినట్లు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు తన కుమార్తె నిబంధనల ప్రకారమే అనుమర్లపూడిలో భూమిని కొనుగోలు చేసినట్లు ఎవరి భూమిని తాము రాయించుకోలేదని దానికి సంబంధించిన అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నట్లు ఆయన తెలిపారు తన నిజాయితీ నిరూపించుకోవడానికి ఎలాంటి బహిరంగ చర్చకైనా తాను సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు తాను అవినీతిపరుడునని అనమర్లపూడి గ్రామంలో నిరూపిస్తే తాను గ్రామం వదిలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షులు ఎం మల్లికార్జున రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మురళి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల పందాల ప్రదర్శనకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి శ్రీకారం



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలం ధర్మవరం గ్రామంలో మంగళవారం స్థానిక నాగేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎడ్ల పందాల ప్రదర్శనకు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయ క్రీడలు, పందాల వంటి ఉత్సవాలు మన సంస్కృతికి అద్దం పట్టే కార్యక్రమాలని పేర్కొన్నారు. ఈ తరహా సాంప్రదాయ వేడుకలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. కార్యక్రమంలో టిడిపి జనసేన మరియు బిజెపి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్యకర్తే అధినేత



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అధినేతలని, వారందరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్ మంత్రులు, జోనల్ కోఆర్డినేటర్లదేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ%శీ% ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పార్టీకి కార్యకర్తే అధినేత అనే టీడీపీ విధానం పక్కాగా అమలు కావాలని, ఆ దిశగా ప్రతీ కార్యకర్తకు పార్టీలో ప్రాధాన్యం ఉండేలా చూడాలని జోనల్ కోఆర్డినేటర్లకు తేల్చి చెప్పారు. అధికారంలో ఉన్నామనే నిర్లక్ష్యం వద్దే వద్దని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత కసిగా పనిచేశారో, అంతకంటే ఎక్కువ పట్టుదలతో పనిచేసి కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. ఇంఛార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ స్థానిక ఎన్నికల వ్యూహరచన చేయాలని జోనల్ కోఆర్డినేటర్లకు ఆదేశాలు ఇచ్చారు. జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట తెలుగుదేశం ఇంఛార్జ్ ల సమన్వయం ఎంతో కీలకం

- పార్టీలో ప్రతీ ఒక్క కార్యకర్తకూ న్యాయం జరగాలి
- అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి
- నెలాఖరులోగా అన్ని పార్టీ, నామినేటెడ్ పదవులూ భర్తీ చేస్తాం
- ఇంఛార్జ్ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో జోనల్ కోఆర్డినేటర్లు సమన్వయం చేసుకోవాలి
- ప్రతిపక్షంలో ఉన్నప్పటి కంటే ఇంకా బలంగా పనిచేయాలి
- టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దిశానిర్దేశం

అని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి వెళ్లి పార్టీ వ్యవహారాలపై జోనల్ కోఆర్డినేటర్లు సమీక్షించాలని సూచించారు. ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు సమన్వయం పెంచే బాధ్యత జోనల్ కోఆర్డినేటర్లదేనని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలు తప్పనిసరిగా గ్రీవెన్స్ నిర్వహించి, అర్జీలు తీసుకుని వారి స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వైసీపీ ఐదేళ్లలో పెట్టిన అక్రమ కేసులపై సమీక్షించి చట్టపరంగా పరిష్కరిద్దామన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు త్వరితగతిన భర్తీ చేస్తామని లోకేష్ చెప్పారు. జోనల్ కోఆర్డినేటర్లు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి నియోజకవర్గాలలో క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు పెన్షన్ల పంపిణీ, గ్రీవెన్స్, క్యాడర్ మీటింగ్స్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో తప్పని సరిగా పాల్గొనే విధంగా చూడాలన్నారు. వీటన్నింటిపైనా జోనల్ బాధ్యులు ఇచ్చిన నివేదికలు అధిష్టానం సమీక్షిస్తుందని తెలిపారు. ప్రమాద బీమా చెక్కులు తగిన సమయంలోనే బాధిత కుటుంబ సభ్యులకు అందజేయాలని కోరారు. పార్టీ డైరెక్షన్‌లోనే ప్రతి నాయకుడు పనిచేసే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్ లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర యాదవ్, దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### – మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు

**తెనాలి, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు హెచ్చరించారు.



పట్టణంలోని చినరావూరు, ముత్తంశెట్టిపాలెం, వైకుంటపురం కాలనీతో పాటు పలు పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు, మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, సిబ్బందితో కలిసి మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలు జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన సిబ్బందికి తగు సూచనలు చేశారు. వ్యాపారులను కలిసి ప్లాస్టిక్ సంచులను వినియోగించవద్దని సూచించారు. 16వ వార్డులోని ముత్యం శెట్టిపాలెం తదితర ప్రాంతాల జరుగుతున్న గ్యాంగ్ వర్క్ పనులను పరిశీలించి, కాలువలలో పూడికను పూర్తిస్థాయిలో తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలో వార్డుల వారీగా గ్యాంగ్ వర్క్ ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. కాలువలలో తొలగించిన పూడిక మట్టిని ఎప్పటికప్పుడు తరలించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ పట్టణంలో పట్టణంలో పారిశుద్ధ నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలని చెత్తను కాలువలలో, ఎక్కడపడితే అక్కడ వేయకుండా పురపాలక సంఘ వాహనాలకు అందించాలని ఆయన కోరారు. పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణలో ప్రజలు పురపాలక సంఘానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు డి వసంతరావు ,దివి అనిత, మున్సిపల్ ఇంజనీర్ పి శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎడ్యుకేట్ ది సొసైటీ వార్షికోత్సవం





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఎడ్యుకేట్ ది సొసైటీ స్థాపించి 14 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న శుభ సందర్భంగా ఆదరణ అనాథ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులతో కలిసి వార్షికోత్సవ కేక్ కట్ చేశారు. వారికి బ్రెడ్ మరియు బిస్కెట్స్ అందించారు ,అనంతరం పట్టణంలోని యానాది కాలనీలో భరతమాత అన్నప్రసాద వితరణ 741 వ రోజు ఎడ్యుకేట్ ది సొసైటీ వారి సహాయంతో 121 మంది నిరుపేదలకు భోజనం అందించటం జరిగింది. ఈ సందర్బంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎడ్యుకేట్ ది సొసైటీ యొక్క సేవలను కొనియాడారు. అంతేకాకుండా ఈ సంస్థ ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్లాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్.అన్సారీ మరియు భరత్, షరీఫ్, నరసింహ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ముప్పాళ్ళ మండలంలోని నార్నెపాడు , పలుదేవర్లపాడు గ్రామాలలో వ్యవసాయ అధికారి ఎస్ శ్రీధర్ రెడ్డి వరి పంటలను పరిశీలించారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాల్లో పర్యటించి, పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పైరు నందు బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు, కాండము తోలుసుపురుగు ను గమనించడం జరిగినది. కనుక బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు నత్రజని ఎరువులను తగ్గించి పొలం నందు నీటిని తీసివేసి ఒక ఎకరంనకు 20 కేజీల పొటాషి చెరువును పైరుకు అందించవలెనని అదేవిధంగా కోసైడ్ 400 ఎంజి మరియు సేఫ్తో సైక్లిన్ 200 ఎంఎల్ ఒక ఎకరంనకు పిచికారి చేయవలెనని తెలిపారు .అదేవిధంగా కాండము తోలుసు పురుగు నివారణకు కార్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్పర్ ఫోర్ జి గుళికలను 8 కేజీలు ఎకరానికి లేక కార్బో ఫ్యూరాన్ 3జి 10 కేజీలు ఒక ఎకరానికిమార్చి మార్చి వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు . ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ శేషుబాబు, నార్నెపాడు గ్రామ వ్యవసాయ సహాయకుడు జి పి లిప్ మరియు నార్నెపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జగన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బలసాని



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** తాడేపల్లి లోని, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వై.యస్.ఆర్ సీ.పీ అధ్యక్షులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ప్రత్తిపాడు నియోజకవర్గం వై సీపీ ఇంచార్జి బాలసాని కిరణ్ కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించినట్లు ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ ప్రసాద్



**మాచవరం, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మాచవరం మండలం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ సూచించారు మంగళవారం వైద్యశాలలో మాట్లాడుతూ ప్రస్తుతం చలి తీవ్రత పెరిగిందని ప్రతిరోజు వందల సంఖ్యలో చిన్నారులు జలుబు, దగ్గు ,జ్వరాలతో బాధపడుతూ హాస్పిటల్ కి వస్తున్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే చలి తీవ్రతకు తగ్గట్లు రగ్గులు దుప్పట్లు వాడుకోవాలన్నారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలన్నారు బాగా దగ్గు జలుబు ఉంటే వెంటనే వైద్యశాలకు వచ్చి పరీక్షలు నిర్వహించుకుని మందులు వాడుకోవాలన్నారు. సొంత వైద్యం చేయరాదని వైద్యుల సలహాలు మేరకే మందులు వాడుకోవాలన్నారు.

## అనుచరులని కష్టం లో ఆదుకోవడమే నాయకత్వ లక్షణం

### – బత్తుల బాబురావు



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణానికి చెందిన జన సైనికుడు.కొమెర రమణయ్య, భార్యకు మాచర్ల పట్టణం లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో పెద్దాపరేషన్ జరిగినది జనసేన నేత (వకీల్ సాబ్) బత్తుల బాబురావు హాస్పటల్లో ఆ కుటుంబాన్ని పరామర్శిస్తూ వ్యక్తిగతంగా 10000?లు హాస్పటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించి జన సైనికునికి అండగా ఉన్నానని ఆర్థిక భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన నాయకత్వం అనేది విజయాల పతాకాన్ని ఎగరేసేటప్పుడు మాత్రమే కాదు, అది తమ అనుచరులు అతిపెద్ద కష్టాల్లో, నిరాశలో ఉన్నప్పుడు కూడా వారిని సంతోషంగా, ధైర్యంగా ముందుకు నడిపించే ఒక మహోన్నతమైన బాధ్యత అని నాయకుడు తన వెనుక నడిచే వారి భయాన్ని తొలగిస్తాడు, వారి కష్టాన్ని తనదిగా పంచుకుంటాడు ఆ చీకటి రోజులలో కూడా తమ లక్ష్యం పట్ల వారి నమ్మకాన్ని చెక్కుచెదరకుండా కాపాడతాడు. కేవలం సుఖంగా ఉన్నప్పుడు సంతోషాన్ని పంచడం కాదు, కష్టంలో కూడా వెన్నుతట్టి, భవిష్యత్తుపై భరోసా కల్పించడమే అసలైన, శాశ్వతమైన నాయకత్వ లక్షణం."కష్ట సమయాలలో కూడా తన అనుచరులకు ధైర్యం, ఆశ కల్పించి, వారిని సంతోషంగా ఉంచేవాడే నిజమైన నాయకుడు.అని ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు అన్నారు ఈ కార్యక్రమంలో . బత్తుల శివ, కొమర శ్రీను, డేవిడ్, చెన్నకేశవులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్, రొంపిచర్ల మండలాలకు విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

ఎన్.లక్ష్మినారాయణ

(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116